పంటల బీమాను తక్షణమే చెల్లించాలి

విశాలాంధ్ర-మందస : రైతులకు సంబంధించి పంట బీమాను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని, పాత రుణాలు లక్ష రూపాయలోపు మాఫీ చేయించి వాటి స్థానంలో కొత్త రుణాలు మంజూరు చేయాలని మహేంద్ర రైతు సంఘం అధ్యక్షులు బెస్తా కామేశ్వరరావు అన్నారు. ఈమేరకు శుక్రవారం తహశీల్దార్ బడే పాపారావుకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆలస్యంగా నాట్లు వేయడం జరిగిందని, దీనికి నత్రజని ఎరువులు వేయకపోతే దుబ్బు కట్టడం, పిలకల రావడం తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి యూరియా వేయాల్సి ఉందని, యూరియా కొరత ఉండడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు వర్తకుల నుంచి యూరియా బస్తాకు 500 రూపాయలు అదనంగా చెల్లించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడిందన్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే రైతులకు యూరియా సరఫరా చేయాలని కోరారు. ఉబాలు లేని ప్రాంతంలో అపరాల విత్తనాలు, చిరు ధన్యాల విత్తనాలు ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గత నాలుగేళ్లుగా జీడి రైతులు తమ సమస్యల కోసం పోరాడుతున్నారని, ఇప్పటికీ న్యాయం జరగలేదని, తక్షణమే రైతు భరోసా కేంద్రాల ద్వారా 80కేజీల జీడి బస్తాను 16వేల రూపాయలకు కొనుగోలు చేయాలని కోరారు. తిత్లీ నష్టపరిహారం పూర్తిగా అందని 7వేల మంది రైతులకు రెండో విడతలో 12వేల మంది రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో కొర్ల హేమారావు చౌదరి, ఫ్రుల్లా గౌడ్, ఎం.నారాయణలు ఉన్నారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

పలాస ఆర్డీవో సీతారామ్మూర్తి

విశాలాంధ్ర-పలాస : లింగ నిర్ధారణ చట్ట రీత్య నేరమని, ప్రభుత్వ నిబంధనలను లోబడి స్కానింగ్ సెంటర్లు పని చేయాలని పలాస ఆర్డీవో సీతారామ్మూర్తి అన్నారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో సబ్ డిస్ట్రిక్ట్ మల్టీ లెవెల్ అప్రోవిటెడ్ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట నిబంధనలు ప్రకారం స్కానింగ్ సెంటర్లు నిర్వహించాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్కానింగ్ సెంటరుకు వచ్చిన ప్రతి రోగి, గర్భిణీ వివరాలను రికార్డుల్లో పొందుపర్చాలని అన్నారు. నమోదు చేసిన వివరాలను వైద్య ఆరోగ్య శాఖాధికారులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న స్కానింగ్ కేంద్రాలను సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు డిఎంఅండ్‌హెచ్‌వో వెంకటేశ్వరులు, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ సూర్యకళ, పలాస డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో ప్రసాదరావు, సిఐ శంకరరావు, డాక్టర్ యు.కిరణ్‌కుమార్, డాక్టర్ సురేష్‌కుమార్, గ్రీన్ ఆర్మీ సంస్థ అధ్యక్షులు గోపాల్, సిబ్బంది ఎస్.రుషికేశ్వరరావు, నిరంజన్‌కుమార్‌లు పాల్గొన్నారు.

మారథాన్‌లో విజేతలకు బహుమతులు, ప్రోత్సాహకాలు

డిఎంహెచ్‌ఓ డా. బి.మీనాక్షి

విశాలాంధ్ర-శ్రీకాకుళం : మారథాన్‌లో విజేతలకు బహుమతులు, ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు డిఎంహెచ్‌ఓ డా. బి.మీనాక్షి అన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన పెంపొందించడానికి వీలుగా జిల్లా కేంద్రంలో యూత్ ఫెస్టు 5కె రెన్ మారథాన్ నిర్వహిస్తున్న డిఎంహెచ్ ఓ డాక్టర్ మీనాక్షి తెలిపారు. డిఎంహెచ్ఓ కార్యాలయంలో యూత్ ఫెస్ట్ 5కె రెడ్ఆన్ మారథాన్ 2023 నిర్వహణపై మాట్లాడుతూ కలెక్టరేట్ నుంచి అరసవల్లి కూడలి వరకు 5కె రన్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మారథాన్లో 17 నుంచి 25 ఏళ్ల మధ్య వయసు గల విద్యార్థులు పాల్గొవాలన్నారు. మారథాన్ లో విజేతలుగా నిలిచి వారికి నగదు బహుమతులు, ప్రోత్సాహకాలు అందజేస్తామన తెలిపారు. మొదటి బహుమతిగా రూ. పది వేలు, ద్వితీయ బహుమతిగా రూ.7 వేలు, తృతీయ బహుమతిగా రూ5 వేలు అందజేస్తున్నట్లు ప్రకటించారు. కార్యాలయ పనివేళల్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఇతర సమాచారం కోసం 9494474266 సెల్ నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

ప్రజారోగ్యం మెరుగుపరిచేందుకే ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-ఆమదాలవలస : ప్రజారోగ్యం మెరుగుపరిచేందుకే ఆరోగ్య సురక్ష ఆయుష్మాన్ భవ ఆరోగ్యం మరియు సంరక్షణ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లింగరాజు తెలిపారు. శుక్రవారం ఆయుష్మాన్ భవ ఆరోగ్య, సంరక్షణ కార్యక్రమంలో భాగంగా మోనింగి వారి వీధి అర్బన్ హెల్త్ సెంటర్ హాస్పిటల్ సిబ్బంది తో కలసి ఉచిత మెడికల్ చెకప్, రక్త పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేసారు. ఆయుష్మాన్ భవ కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని రోగులకు వివరించారు. వ్యాధులు, జ్వరాలు ప్రజల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొనేందుకు 15 రకాల పరీక్షలతో పాటు, 150 రకాల మందులను అందించనున్నట్లు వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఫార్మసిస్ట్ చింతాడ వరుణ్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ ఉపేంద్ర, స్టాఫ్ నర్స్ జ్యోతి, డేటా ఆపరేటర్ ఎల్ హేమంత్, ఎల్ జి ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు ఉద్దానం యూత్ క్లబ్ సత్కారం

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని బొరివంక గ్రామంలో గల ఉద్దానం యూత్ క్లబ్ (యు.వై.సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన చవితి ఉత్సవాల్లో భాగంగా కళాకారులకు ఘనంగా సత్కరించారు. చవితి ఉత్సవాల్లో భాగంగా పలాస డివిజన్ స్థాయిలో ఏర్పాటుచేసిన శ్రీ కాళీమాత వేషధారణ నృత్య ప్రదర్శనలో నృత్యం చేసిన కళాకారులతో పాటు,నృత్యానికి వాయిద్య సహకారాలు అందించిన సుమారు 30 మంది కళాకారులకు క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ కాళిక వేషధారణలో ఎంతో ప్రావీణ్యత కనబరిచిన సోంపేట మండలం బారువ గ్రామానికి చెందిన రమేష్ తో పాటు వారి శిశు బృందానికి అలాగే సన్నాయి మేళం లోని ప్రారంభించిన ప్రతి ఒక్కరికి దుస్సాలువతో సత్కరించి మెమొంటోలను అందజేసి ప్రశంస పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీరాంప్రసాద్, ఎంపీటీసీ సతీష్ కుమార్, స్థానిక కాళికా దేవాలయం పూజారి పురుషోత్తం బిసాయి, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు దీనబంధు, వెంకటేష్ తో పాటు సీనియర్ పాత్రికేయులకు కేశవరావు, క్లబ్ ఉపాధ్యక్షులు కాళిదాస్, ప్రసాద్ రావు క్లబ్ సభ్యులు నారాయణ,దొంబురు, ధర్మారావు, గురుమూర్తి,మోహన్,శంకర్రావు,రాజు, కాళీ, దిలీప్, జస్వంత్,బాలు తదితరులు పాల్గొన్నారు.

పిచ్చి కుక్కదాడిలో 20 మందికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-పలాస : పలాస సీతమ్మ తల్లి మార్కెట్ నుంచి కేటీ రోడ్డు పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు రోడ్డుపై ప్రయాణం చేస్తున్న విద్యార్థులు, వ్యాపారులు, కూలీల పై శుక్రవారం పిచ్చి కుక్క దాడి చేయడంతో 20మందికి తీవ్ర గాయాలయ్యాయి. పలాస ఉదయపురం గ్రామానికి చెందిన రౌతు హరి, పలాసకు చెందిన చైతన్య,టి రోహిత్, ఎం.మోహన్‌రావు, వై డిలేశ్వరి, చక్రవర్తి, ఏ.సతీష్, బి.బిహార, కే.డిల్లేశ్వరరావు, వై. డిల్లేశ్వరి, టి.రామారావు, ఎస్. రజని, టి సౌమ్య, వై చిన్నమ్మలు, బి దుర్గా దాస్, లేబర్ కాలనీకు చెందిన ఎన్ కృష్ణారావు, శాసనాం గ్రామానికి చెందిన కే దామోదర్ రావు, కాశీబుగ్గకు చెందిన ఎన్ భాస్కరరావు, రెంటికోట గ్రామానికి చెందిన కె మార్టన్, నందిగాం మండలం కొత్త అగ్రహారం గ్రామానికి చెందిన ఆర్ లక్ష్మణ్ రావులు వివిధ పనులతో పలాస మార్కెట్ రాగా ఎక్కడ నుంచో పిచ్చి కుక్క ఒకరి తర్వాత ఒకరిని దాడి చేసి గాయాలపాలు చేసింది. చేతులు, కాళ్ళు పై ముక్క ముక్కలు తీసింది. దీంతో క్షతగాత్రులను పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఎవరికి ఎటువంటి ప్రాణహాని లేదని పలాస వైద్యులు తెలిపారు. చివరకు పిచ్చి కుక్కను స్థానికులు హతమార్చినట్లు సమాచారం.

సబ్ కలెక్టర్ కలిసిన దువ్వాడ వాణి

విశాలాంధ్ర-టెక్కలి : సబ్ కలెక్టర్ నూరుల్ కుమార్‌ను టెక్కలి నియోజకవర్గ వైసీపీ ఇంఛార్జ్ దువ్వాడ వాణి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టెక్కలి నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

ఓబీసీ, మైనార్టీ సవరణతో మహిళా బిల్లును అమలుచేయాలి

విశాలాంధ్ర-కాశీబుగ్గ : చట్ట సభల్లో మహిళలకు 33.3శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు 27 ఏళ్ల తరువాత పార్లమెంటులో ఆమోదించారని, ఇంత పోరాటాల అనంతరం ఓబిసి, మైనార్టీ సవరణ లేకుండానే యాధాతధంగా తీసుకురావడం తీవ్ర అభ్యంతకరమని ప్రగతి శీల మహిళాసంఘం జిల్లా అధ్యక్షురాలు బదకల ఈశ్వరమ్మ అన్నారు. శుక్రవారం కాశీబుగ్గలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇన్నేళ్లు ప్రధానంగా బిల్లుకు అడ్డుపెట్టిన అంశాలను దానికి కావాల్సిన కుల, జన గణనలను ప్రక్కన పెట్టి పితృస్వామ్య కుల, దురహంకారంతో 27 ఏళ్లుగా తొక్కి పెట్టిన మహిళా బిల్లుకు ఇప్పుడు మోక్షం కలిగినట్లుగా చెప్పుకోవడం వెనుక ఉన్న కపట అవకాశ వాద రాజకీయాలను అర్థం చేసుకోవాలని, దీనిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బిల్లులో ఇప్పటికే అమలవుతున్న ఎస్టీ, ఎస్సీ రిజర్వేషన్లు తప్పా బహుజన, మైనార్టీ కులాల్లోని మహిళల ప్రాతినిద్యం లేదని అన్నారు. మైనార్టీ వర్గాల మహిళల ప్రాతినిద్యం లేకున్నట్లయితే అదిపత్య కులాల సంపన్న వర్గాల మహిళల తప్పా శ్రామిక వర్గాల మహిళలు, సామాజిక అణచివేతకు గురవుతున్న మహిళలు చట్టసభలకు ఎన్నిక కాలేరన్నారు. ఇప్పటికే వారసత్వ, కులతత్వ అధిపత్య రాజకీయాలకు మాత్రమే మహిళలను పరిమితం చేస్తున్న రాజకీయ ఆర్థిక పరిస్థితుల్లో స్వతంత్రంగా మహిళలు ఆయా వర్గాలకు మహిళా లోకానికి ప్రతినిధులుగా చట్టసభల్లో అడుగు పెట్టలేరని అన్నారు. ఆయా రంగాల్లోని మహిళా సమస్యలు ముఖ్యంగా మహిళలు ఎదుర్కొనే హింస వివక్షత, సామాజిక అణచి వేత తదితర అంశాలు చర్చించడానికి తగిన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి అమలు చేయడానికి అన్ని వర్గాల మహిళలకు చట్ట సభల్లో సమ భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అన్నిరంగాల్లో సమ భాగస్వామ్యం మహిళల హక్కుగా గుర్తించాలని, అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం, రాజ్యాంగ స్ఫూర్తి అవుతుందన్నారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు సుహాసిని, సరస్వతిలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి
- ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్మికుల ధర్నా

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : మున్సిపాల్టీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేసి, కనీస వేతనం రూ.26 వేలు అందించాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏ.ఐ.టి.యు.సి. అనుబంధం) డిమాండ్ చేసింది.శ్రీకాకుళం నగర పాలక సంస్థ కార్యాలయం ముందు శుక్రవారం ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు పర్మినెంట్ చేసి,కనీస వేతనం రూ.26 వేలు అందించాలని,సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,కార్మికులకు జీ.పి.ఎఫ్.ఖాతాలు ఓపెన్ చేయాలని, పది లక్షల రూపాయిలు ప్రమాద బీమా అమలుకు చేయాలని, సహజ మరణం పొందిన కార్మిక కుటుంబాలకు అయిదు లక్షలు పరిహారం అందించాలని, కార్మికుల కుటుంబాలకు ఆరోగ్య భీమా వర్తింప చేయాలని, ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచార సభల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని నినదించారు. అనంతరం ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణి అప్పల రాజు,గౌరవ అధ్యక్షులు కొమర భాస్కర రావు, ఏ.ఐ.టి.యు.సి. జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖరావులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచార సభల్లో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చి నాలుగున్నర ఏళ్ళు అయినా అమలు చేయకపోవడం ఆందోళనకరమన్నారు. ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేసి మున్సిపల్ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికులు, ఇంజనీరింగ్, డ్రైవర్లు, క్లాప్ డ్రైవర్స్, నగర దీపి, పార్కుల్లో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కారించి పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి. ముఖ్య సలహాదారు చిక్కాల గోవిందరావు, అధ్యక్షులు మాడుగుల రాఘవ, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామవాస గణేష్,అర్జీ పెద్ద మణి,వైస్ ప్రెసిడెంట్ అరుగుల రాంబాబు, కార్యదర్శి అరుగుల రమణ,కోశాధికారి అర్జీ పోలావతి, కళ్యాణి రామ చంద్రరావు, కె.తారకేశ్వర రావు, ఎస్. కె.రసూల్, టి.నారాయణరావు, కళ్యాణి సరస్వతి, యండ కోటేశ్వర రావు, అరుగుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

విశాలాంధ్ర బుక్ వ్యాన్ ప్రారంభంలో డీఎస్పీ వై. శ్రుతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ప్రతీ ఒక్కరూ పుస్తక పఠనం చెయ్యాలని పుస్తక పఠనం తో ఎంతో విజ్ఞానం లభిస్తుందని శ్రీకాకుళం డీఎస్పీ వై. శ్రుతి అన్నారు. స్థానిక బాపూజీ కలామందిర్ వద్ద విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారి విశాలాంధ్ర సంచార పుస్తకాలయం (మొబైల్ వ్యాన్) ను శుక్రవారం డీఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తీరిక సమయం లో పుస్తకాలు చదవటం అలవాటు చేసుకోవాలని, పుస్తక పఠనం తో మంచి విజ్ఞానం తో పాటు ప్రశాంతత కూడా లభిస్తుందన్నారు. ప్రస్తుత రోజుల్లో చాలా మంది సెల్ ఫోన్ లో నిమగ్నమై సమయాన్నీ హృదా చేస్తూ సోషల్ మీడియాకు దగ్గరై లేని పోని ఇబ్బందులు పడాల్సి వస్తుందని, మొబైల్ వాడకాన్ని తగ్గించి మంచి పుస్తకాలు చదవటం వలన మేధస్సు పెరుగుతుందన్నారు. స్నేహితులకు కుటుంబ సభ్యులకు బహుమతులు ఇచ్చే వాటిలో మంచి పుస్తకాలు ఇవ్వటం తో వారు వాటిని చదివి విజ్ఞానం పొందటం తో పుస్తకాల్లో ని మంచి విషయాలు పది మందికి చెబుతారని, మంచి పుస్తకాలు చదివి మన విజ్ఞానం పది మందికి పంచటం లో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. తల్లి దండ్రులు పిల్లల తో మంచి మంచి పుస్తకాలు చదివించడం ద్వారా వారు ఉన్నత శిఖరాలు అందుకోవటానికి బాటలు వెయ్యాలని ఆమె కోరారు. మంచి పుస్తకాలు తో స్నేహం మంచి నడవడికకు కారణం అవుతాయని ప్రతీ ఒక్కరూ మంచి పుస్తకాలు కొని ఇంట్లో పెట్టడం వలన కాళీ సమయం లో వాటిని చదివి ఎన్నో విషయాలు తెలుసు కోవచ్చన్నారు. సాయత్యం పై ప్రతీ ఒక్కరూ పట్టు సాధించాలని ఆమె కోరారు. విశాలాంధ్ర బుక్ వ్యాన్ లో ఆరోగ్యానికి, ఉద్యోగ సాధనకు, సాహిత్యం, ప్రపంచ చరిత్ర తదితర పుస్తకాలు అందు బాటులో ఉన్నాయని, విశాలాంధ్ర విజ్ఞాన బాండాగారం అని, మన వద్దకే మంచి పుస్తకాలు వస్తాయని దీన్ని సందర్శించి మంచి పుస్తకాలు తో స్నేహం చేస్తారని ఆమె ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, టూ టౌన్ ఎస్సై లక్ష్మణరావు, శ్రీకాకుళం నగర సీపీఐ సహాయ కార్యదర్శి కొమర భాస్కర రావు, విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ రవి బాబు, బుక్ వ్యాన్ ఇంచార్జ్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం స్పందన అర్జీల సత్వరం పరిష్కరించాలి

-నాణ్యతతో పరిష్కారానికి చర్యలు చేపట్టండి
-ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఎం నవీన్

విశాలాంధ్ర-పాతపట్నం: అర్జీదారుడు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఎం నవీన్ అన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల సమస్యలను సావదానంగా వింటూ సత్వరం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పాతపట్నం తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఇంచార్జ్ కలెక్టర్ ఎం నవీన్ ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదులపై తక్షణ పరిష్కారానికై బుధవారం పాతపట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసి జెకెసి వినతుల స్వీకరణ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం, హిరమండలం, మెళియాపుట్టి మండలాలకు చెందిన పలువురు తమ సమస్యలు తెలియజేస్తూ వినతి పత్రాలను అందించారు. ప్రధానంగా గుమ్మగడ్డకు గండ్లు పడ్డాయని వర్షాకాలంలో తమ పంట పొలాల్లోనికి వరద నీరు రావడంతో పంటలకు నష్టం వాటిల్లుతుందని స్థానిక రైతులు వినతి పత్రాలను అందించారు. అలాగే విద్యుత్ సమస్యలు, తాగునీరు, రహదారి సమస్యలు తెలియజేస్తూ పలువురు వినతి పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, అదనపు సూపరేంటెడెంట్ అఫ్ పోలీస్ విఠలేశ్వరరావు, డిఆర్డిఎ పథక సంచాలకులు డా. విద్యాసాగర్, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ వేంకటే రామన్, జిల్లా విద్యాశాఖధికారి వెంకటేశ్వర రావు, జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి అధికారులతో పాటు పాతపట్నం తహసీల్దార్ కె.రవిచంద్ర మండల పలు శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్రీ రిపబ్లిక్‌కు వలంటీర్లు ఎంపిక

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : వచ్చే ఏడాది జనవరి 26న ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే ఫేరెడ్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ తరపున పాల్గొనే ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఎంపిక పోటీలు శుక్రవారం వర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం అనురాధ పర్యవేక్షణలో ఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధికారి ఆర్ సైదా పరివేక్షణలో జరిగిన ఎంపికలకు జిల్లా వ్యాప్తంగా అనుబంధ కళాశాలల నుంచి 90 మంది వాలంటీర్లు హాజరయ్యారు. వీరికి మార్చ్ ఫాస్ట్, శారీరిక దారుఢ్య పరుగు పందెంతోపాటు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఎంపిక అయిన వాలంటీర్ల వివరాలు త్వరలో ప్రకటిస్తారు.

ఇంటింటికి ఆరోగ్య సర్వే చేపట్టాలి : ఎంపీపీ ప్రతినిధి ప్రకాష్

విశాలాంధ్ర-కవిటి : జగనన్న సురక్ష కార్యక్రమం విధివిధానాలను వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికి ఇంటింటికి వివరించి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు తెలియజేసి ప్రతీ ఇంటింటికి ఆరోగ్య సర్వే చేపట్టాలని ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ ఆరోగ్యం సిబ్బందికి సూచించారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని కొజ్జిరియా గ్రామ పంచాయితీ కార్యాలయంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సూర్య నారాయణ, కొజ్జిరియా సర్పంచ్ ఉప్పాడ నీలా పద్మనాభం,ఎంపీటీసీ సభ్యులు దాస్, గొర్లెపాడు సర్పంచ్ ప్రతినిధి వరగాన వల్లయ్య, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మూడు వేల కోట్లతో 8 ప్యాలస్‌లు

- జగన్ రెడ్డి నీవు పేదవాడివా..?
- టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస : 3 వేల కోట్ల రూపాయలతో 8 ప్యాలెస్లు నిర్మించుకున్న జగన్మోహన్ రెడ్డి నీవా పేద వాడివి, 70 వేల ఎకరాల ఆస్తిపరుడువి ప్రజల ముందు పేదవాడిగా నటిస్తున్నావా జగన్ రెడ్డి అని జిల్లా టిడిపి అధ్యక్షులు కూన రవికుమార్ ప్రశ్నించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆమదాలవలస లో కొనసాగుతున్న నిరసన దీక్షలలో పాల్గొని మాట్లాడారు. ఇదుపులపాయ, బెంగళూరు ప్యాలెస్, హైదరాబాద్ ప్యాలెస్ తాడేపల్లి ప్యాలస్లతోపాటు విశాఖపట్నం ఋషికొండ వద్ద విలాసవంత భవనాలు నిర్మించుకున్న నీవు పేదవాడివా అని నిలదీశారు. ఎమ్మా ర్పీఎస్ మాల మహానాడు అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ మైనారిటీ అనుబంధ సంఘాల ఆధ్వ ర్యంలో నిరసన దీక్షలు శుక్రవారం నిర్వహించారు. నిరంతరం ప్రజల కోసం పరిత పిస్తున్న చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయించి నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్న సైకో జగన్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలవి గాని హామీలను ప్రజలకు ఇచ్చి ఒక్క అవకాశం అని చెప్పి అధికారం వచ్చిన తర్వాత ప్రజలను అదః పాతాళానికి తొక్కి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ విహార యాత్రలు చేస్తున్నారని మండిపడ్డారు. స్కిల్ డెవలప్మెంట్ లో రెండున్నర లక్షల మంది యువతకు శిక్షణ అందించి 75 వేల మందికి ఉద్యోగాలు కల్పించింది చంద్రబాబు నాయుడు అని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం విజయం సాధించి చంద్రబాబు నాయుడు ను మళ్ళీ ముఖ్య మంత్రిగా ఎన్నుకోవడం ఖాయమని, ఎప్పుడు ఎన్నికలు వస్తాయా జగన్ ని ఇంటికి పంపించాలన్న ఆలోచనతో ప్రజలు ఎదురు చూస్తున్నారని వివరించారు. ఈ కార్య క్రమంలో బోనెల అప్పారావు, రాడా విజయ్ కుమార్, తోట రాము, ఎచ్చెర్ల సంజీవి, నాగళ్ళ మురళి నవిరి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పార్టీని బలోపేతం చేయాలి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : రానున్న 2024 ఎన్నికల్లో వైసీపీ పార్టీ గ్రామాల్లో బలోపేతం చేయాలని వజ్రపుకొత్తూరు ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలం బైపల్లిలో వైసీపీ సిపి పార్టీ కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు, సచివాలయం కన్వీనరు, కస్టర్ ఇన్‌చార్జీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకోవాలని అన్నారు. ఓటర్ల జాబితాలో కొత్త ఓటు నమోదు చేయించాలన్నారు. కార్యక్రమంలో జోగి అప్పారావు, ఉపసర్పంచ్ అమర దుర్యోదన, డొంక సింహాచలం, దున్న మాదవరావు, మద్దు పాపారావు, బొంగ బాబూరావులు పాల్గొన్నారు.

గృహసారధులకు భీమా

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం పాలతలగాం, గోవిందపురం, ఉమ్మినాడ సచివాలయాల పరిధిలో జేసిఎస్ మండల ఇన్చార్జ్ మోడీ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గృహ సారుదుల భీమా నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పాలతలగాం సర్పంచ్ నక్కిట్ల అప్పన్న, పాలతలగం ఎంపిటిసి అరుణ అప్పలనాయుడు, వైకాపా యువ నాయకులు నెక్కెట్ల నరేష్ పాలతలగం సచివాలయ కన్వీనర్లు, అలాగే గోవిందపురం సర్పంచ్ రేయ్యి రామిరెడ్డి, గోవిందపురం సచివాలయ కన్వీనర్లు, ఉమ్మిలాడ సచివాలయం పరిధిలో కన్వీనర్లు గృహ సారధులు వాలంటీర్లు పాల్గొన్నారు.

భవాని సన్నిదాన నిర్మాణానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం బోరుబద్ర గ్రామంలో నిర్మాణం అవుతున్న శ్రీ శ్రీ శ్రీ దుర్గ భవానీ సన్నిదానం కు, దిబ్బల మరువాడ గ్రామ వాస్తవ్యులు కోవిరి ధర్మారావు భవాని 10000 రూపాయలు నగదును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొప్పుల. రవి గురు భవాని, నవీన్, సూర్య, గోపి, కంటూ, తదితరు భవాని భక్తులు పాల్గొన్నారు.

జీపీఎస్ వద్దు... సీపీఎస్ ముద్దు

ఉద్యోగస్తుల నిరసనలు

విశాలాంధ్ర-కొత్తూరు : ప్రభుత్వ ఉద్యోగులకు జీపీఎస్ వర్తింపు చేస్తూ, రాష్ట్ర మంత్రిమండలి అమోధఇంచడం పట్ల ఉద్యోగస్తులు నిరసనలు వ్యక్తం చేశారు గురువారం ఇక్కడ తాసిల్ దార్ కార్యాలయం ఎదుట ప్లకార్డులు పట్టుకుని నిరసనలకు దిగారు. తమకు పూర్వపు సిపియేస్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తాలూకా ఎన్జీఓల సంఘం అధ్యక్షులు అల్లు తిరుపతిరావు సారథ్యం వహించారు.

లిఫ్ట్ ఇరిగేషన్‌తో మా భూములు సస్యశ్యామలం చేయండి

సబ్ కలెక్టర్‌కు పలు గ్రామాల రైతులు వినతి



విశాలాంధ్ర-పాతపట్నం : మండల రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెప్పుదాం కార్యక్రమంలో తిడ్డిమి, రంకిణి, బగంతర, బురికి పేట, దాసుపురం, చిన్న పద్మాపురం బైరాగిపేట, దశరధపురం, చంగుడి, సరాళి గ్రామములకు చెందిన రైతులు సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ కి వినతి పత్రాన్ని అందించారు. ఈ ధర్మసాగరం క్రింది సుమారుగా 400 ఎకరముల భూములు ఈ నీటితో సాగు చేస్తున్నాం. సదరు ధర్మసాగరంనకు గతంలో లిస్ట్ఇరిగేషన్ చేయు ప్రతిపాదనలు చేసినా అమలు జరినడంలేదని, దాంతో రైతులకు సాగు నీరు అందక చాలా ఇబ్బందులు పడుతున్నాం అంటూ వారి అవేదనను వ్యక్తం చేశారు. రెవిన్యూ అధికారులు ఈ విషయమై సత్వర చర్య తీసుకుని సదరు లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పరని, బగంతర, బురికి పేట పరిసర ప్రాంతాలలో నిర్మించినచో 400 ఎకరాలకు సాగుచేయుటకు అవకాశము కల్పించాలని వెంటనే లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని వినతిపత్రంలో పలు గ్రామాల ప్రజలు కోరారు.

చంద్రబాబును విడుదల చేసే వరకు ఉద్యమం ఆగదు

రిలే దీక్షలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బోయిన గోవిందరాజులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును జైలు నుంచి విడుదల చేసే వరకు ఉద్యమం ఆగదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు అన్నారు. స్థానిక తెలుగుదేశం కార్యాలయ అవరణలో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ ఆధ్వర్యంలో టెక్కలి నియోజకవర్గ టిడిపి శ్రేణులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యావత్ ప్రపంచం మెచ్చిన నాయకుడు చంద్రబాబునాయుడుఅని ఆయన అక్రమ అరెస్ట్ పై తెలుగు రాష్ట్రాలే కాక దేశ విదేశాల్లో సైతం ప్రజలు చంద్రబాబు మచ్చ లేని గొప్ప నాయకుడు అని రోడ్లపైకిచేరి బాహాటంగా తమ నిరసనలను వ్యక్తం చస్తున్నా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు చీమ కుట్టినట్లైనా లేకపోవడం సిగ్గుచేటన్నారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్షనేతగా రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పారదర్శ కంగా పాలన అందించిన గొప్ప ప్రజా నాయకుడు చంద్రబాబు అన్నారు. అటువంటి గొప్ప నాయకుడుని కేవలం రాజకీయ కక్షతోనే వ్యూహాజనీత అరోపణలతో అరెస్ట్ చేశారంటే ఇక ఈ రాష్ట్రంలో సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, టెక్కలి మండల పార్టీఅధ్యక్షుడు బగాది శేషు, సంతబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షుడు జీరు భీమారావు, టెక్కలి నియోజకవర్గ టీడీపీ రైతు సంఘం అధ్యక్షుడు అట్టాడ రవిప్రకాష్ , టీడీపీ నాయకులు నంబాళ్ళ శ్రీనివాస్, గొండు లక్ష్మణరావు, దేవాది సింహాద్రి, బాడాన రవణమ్మ, రెడ్డి అప్పన్న హనుమంతు అప్పలరాజు తదితరులు ఉన్నారు.

ప్రమాద బాధితులను ఆదుకోండి

విశాలాంధ్ర-ఎచ్చర్ల : ఇటీవల మండలంలోని బడివానపేట గ్రామానికి చెందిన 8 మంది చిరు వ్యాపారస్తులకు జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారందరికీ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ కన్నబాబును జిల్లా మత్స్యకార సంఘం ప్రెసిడెంట్ కోనడ నర్సింగరావు ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా ఫిష్ ఆంధ్ర వైస్ ప్రెసిడెంట్ కలిసి విన్నవించారు. ఈ ప్రమాదంలో 18వ తేదీన కారి నరసమ్మ విశాఖలోని కేజీహెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందింది. ప్రమాదంలో చీకటి తవిటమ్మ, మైలపల్లి ము, వారాధి లక్ష్మమ్మ, మూగి నూకమ్మ, వారది లక్ష్మమ్మ, ఉప్పాడ లక్ష్మి, మూగుపల్లి లక్ష్మమ్మ గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

29న జిల్లాకు సునీల్‌కుమార్

పర్యటన షెడ్యూల్ వెల్లడించిన తైక్వాండో శ్రీను

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : రాష్ట్ర ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ ,సీనియర్ ఐపిఎస్ అధికారి పి.వి సునీల్ కుమార్ ఈ నెల 29న శ్రీకాకుళం జిల్లాకి విచ్చేస్తున్నారు. అంబేద్కర్స్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎచ్చెర్ల మండలంలోని చిలకపాలెంలో ఏర్పాటు చేసిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ,లైబ్రరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. మనవాద-మన పంచాయతీ సాధనే లక్ష్యంగా అక్కడ నిర్వహించనున్న బహిరంగ సభలో పి.వి.సునీల్ కుమార్ పాల్గొని దళితులను చైతన్యవంతులను చేసే విదంగా దిశా నిర్దేశం చేయనున్నారు. అంబేద్కర్స్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో 131వ అంబేద్కర్ విగ్రహం అక్కడ ఆవిష్కరణ జరుగుతున్న వేళ అక్కడ గ్రామస్తులు,ఏఐమ్ నాయకులు కలిసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రజలలోకి తీసుకువెళ్లడమే లక్ష్యంగా ఏఐమ్ పనిచేస్తుందని,సీనియర్ ఐపిఎస్ అధికారి పి.వి.సునీల్ కుమార్ ప్రజలకి అంబేద్కర్ ఆశయాల కోసం వివరించనున్నారు. అదే రోజు ఎచ్చెర్లలోని అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులతో పి.వి.సునీల్ కుమార్ ముఖాముఖి మాట్లాడనున్నారు. ఈ మేరకు ఏఐమ్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ ,రాష్ట్ర సైనిక్ విభాగం కన్వీనర్ తైక్వాండో శ్రీను షెడ్యూల్ ను వెల్లడించారు.

మెయిన్‌రోడ్డు విస్తరణకు మోక్షం

- 20కోట్లు రూపాయలు మంజూరు
- వివరాలు వెల్లడించిన జెడ్పీ చైర్‌పర్సన్, మాజీ ఎమ్మెల్యే
- నెరవేరనున్న చిరకాల వాంఛ

విశాలాంధ్ర-సోంపేట : ఎన్నో దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న సోంపేట మెయిన్‌రోడ్డు విస్తరణకు నిధులు మంజూరయ్యాయి. సోంపేట ప్రజల చిరకాల వాంఛ త్వరలో నెరవేరబోతుంది. నిరంతరం ట్రాఫిక్ ఇక్కట్లతో సతమతమవుతున్న సోంపేటకు త్వరలో కొంత మేరకు సమస్యలు పరిష్కారం కాబోతున్నాయి. ఈ మేరకు జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ శుక్రవారం విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. తొలిదశలో సోంపేట రోడ్డు విస్తరణకు 20 కోట్ల రూపాయలు ఆర్అండ్‌బి శాఖ నుంచి మంజూరైనట్లు వెల్లడించారు. ఈ సమస్యపై రాష్ట్రస్థాయిలో స్వయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దృష్టికి సమ్యను తీసుకు వెళ్లినట్లు గుర్తు చేశారు. ఆ మేరకు కొర్లాం జాతీయ రహదారి నుంచి బారువ సోంపేట మీదుగా కంచిలి ఫ్లైఓవర్ వరకు రోడ్డు విస్తరణకు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు 20కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు పంపించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎట్టకేలకు ప్రభుత్వం ఈ సమస్యపై స్పందించి తొలిదశలో సోంపేట మెయిన్‌రోడ్డులో గల స్టేట్‌బ్యాంక్ నుంచి శ్రీనివాస్ మహల్ జంక్షన్ మీదుగా కంచిలి ఫ్లైఓవర్ వరకు డబల్‌రోడ్డు విస్తరణకు 20కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. వ్యాపారస్తులకు, ఇతరులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా 60 అడుగుల వెడల్పుతో మధ్యలో డివైడర్‌తో ఇరువైపులా డ్రైనేజీ కాలువల నిర్మాణంతో పనులు చేపట్టేందుకు 20కోట్ల రూపాయలు వెచ్చించనున్నట్లు తెలిపారు. ఈ పనులు త్వరలో టెండర్లు పూర్తయ్యి పనులు ప్రారంభం కాబోతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్‌లకు సోంపేట మేజర్ పంచాయతీ తరపున సర్పంచ్ నగిరి ప్రభావతి,ఉపసర్పంచ్ మల్లా వెంకటరమణ, వార్డు మెంబర్లు, ఎంపీటీసీ సభ్యులు, ఘనంగా సన్మానించారు. అలాగే జెడ్పీటీసీ ప్రతినిధి తడక జోగారావు, వైకాపా నాయకులు పిరియా విజయ దంపతులు కలిసి సోంపేట మెయిన్‌రోడ్డుపై 60 అడుగులకు సంబంధించిన కొలతలు వేస్తూ హడావుడి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల మనసులు దోచుకుంటున్న జడ్పీ చైర్‌పర్సన్ దంపతులు

విశాలాంధ్ర-కవిటి: ఒకవైపు ఎండలను మరో వైపు వానలనుసైతం లెక్కచేయకుండా ప్రజా సమస్యల తీరుస్తూ లబ్ధిదారుల మనసును దోచుకుంటున్నారు జడ్పీ చైర్పర్సన్ విజయ సాయిరాజ్ దంపతులు.రాష్ట్ర ప్రభుత్వం ఇది వరకు లబ్ధిదారులకు చేకూర్చిన లబ్దిని వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకొని అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి కొన్ని సమస్యలను పరిష్కరిస్తూ లబ్ధిదారుల మన్ననలు పొందుతూ వారి మనసులు దోచుకుంటూ జడ్పీచైర్ పర్సన్ పిరియా విజయ, ఇచ్ఛాపురం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త,మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ దంపతులు కవిటి మండలంలో డీజీపుట్టుగ సచివాలయం పరిధిలో వైసీపీ ముఖ్య నేతలుతో కలిసి 254వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ మేరకు శుక్రవారం డీజీ పుట్టుగ సచివాలయం పరిధిలో డీజీ పుట్టుగ గ్రామం లో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ దంపతులు పాల్గొని ప్రతి కుటుంబం సంతోషంగా ఉండటమే వైసీపీ ప్రభుత్వం లక్ష్యమని ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా వర్తించిన పథకాల ప్రయోజనాలు ప్రభుత్వ విధానాలువివరించారు. ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలుసుకొని, అక్కడికి అక్కడే సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటూ నేరుగా ప్రజలతో కలసి వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ ఇంకా మెరుగైన పరిపాలన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోనే సాధ్యమౌతుందని ముఖ్యమంత్రి పంపిన లేఖను అందజేస్తూ గతనాలుగేళ్లలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి మంచి చేసామని,ఇక ముందు కుడా మంచి చేస్తామని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పిరియా విజయ సాయిరాజ్ ప్రజలను కోరారు.ఏ గడపకు వెళ్ళిన మహిళలు నేతలపై పూల వర్షాన్ని కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కవిటి ఎంపిపి ప్రతినిధి ప్రకాష్,కంచిలి మండల ఎంపీపీ పైలా దేవదాస్,రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేస్వర రెడ్డి,వైసీపీ ముఖ్య నేతలు జయప్రకాశ్,వైస్ ఎంపీపీ పూడి నేతాజీ,పిఎసిఎస్ చైర్మన్ దేవరాజు సాహూ,ఏఎంసీ చైర్మన్ ఎస్ బాబురావు, స్థానిక సర్పంచ్ బి కిరణ్ కుమారి, యుగంధర్, సనపల కృష్ణారావు, బతకల భాస్కరరావు తో పాటుగా పలువురు నాయకులు మండల స్థాయి అధికారులు సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు సర్పంచులు ఎంపీటీసీలు కన్వీనర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమకు మద్దతుగా మేనిఫెస్టోలో పెట్టాలి

విశాలాంధ్ర-పలాస : విశాఖపట్నం ఉక్కు పరిశ్రమకు రాజకీయ పార్టీలు మద్దతుగా నిలవాలని, బిజెపి చేపడుతున్న ఉక్కు పరిశ్రమ ప్రైవేటుకరణ ఆపాలని తమ మేనిఫెస్టోలో పొందుపరచి ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె లోకనాథం అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో ఉక్కు రక్షణ యాత్ర కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న బైక్ ర్యాలీ శుక్రవారం కాశీబుగ్గ బస్టాండ్ కు చేరుకుంది. అనంతరం ఉక్కు ప్రైవేటు కరణకు వ్యతిరేకంగా ప్రజానాట్య మండలి రాష్ట్ర నాయకులు చంటి ఆధ్వర్యంలో కళారూపాల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. అంతకు ముందు కాశీబుగ్గ గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు కోనారి మోహనరావు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు, పలు విమర్శలు చేసుకుంటు న్నారే తప్ప టిడిపి వైసిపి జనసేన పార్టీల అధినేతలు బిజెపి మోచేతి నీళ్ల తాగుతున్నారని విమర్శించారు. జీడి రైతులకు మద్దతు ధర ప్రకటించి రైతు భరోసా కేంద్రాల ద్వారా బస్తా రూ. 16 వేలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖపట్నం ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజయ్ శర్మ మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమ అభివృద్ధి చెందాలని అప్పటిలో దివంగత నేత సర్దార్ గౌతు లచ్చన్న తన పదవిని రాజీనామా చేశారని, నేడు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ఉక్కు పరిశ్రమకు మద్దతు పలుకుతారో లేదో చెప్పాలన్నారు. ఉక్కు పరిశ్రమ ద్వారా లక్ష మందికి ఉపాధి పొందుతున్నారని, ఉక్కు పరిశ్రమను అభివృద్ధి చేస్తే మరో 25 వేల మంది కార్మికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. జిల్లాలో ఉపాధి అవకాశాలు లేక విశాఖపట్నం, ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారని, వలసలు నివారణకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ పరి రక్షణ ఉద్యమ నాయకులు శ్రీనివాస్, సీపీఎం శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి డి గోవిందరావు, జీడి రైతుల సంఘం జిల్లా కన్వీనర్ టి అజయ్ కుమార్, కె వినోద్ కుమార్ , యల్ భోజరాజు కె హేమారావు చౌదరి, కొబ్బరి రైతు సంఘం రాష్ట్ర కో కన్వీనర్ బి లక్ష్మీనారాయణ, సీపీఎం పలాస నాయుకులు యన్ గణపతి, ఆర్ దిలీప్ కుమార్,యం ,ధర్మారావు, యస్ లక్ష్మీనారాయణ, యన్ దిల్లేశ్వరి, జె భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలలో సైకిల్ షెడ్ ఏర్పాటు

విశాలాంధ్ర - హిరమండలం : మండల కేంద్రమైన హిర మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల (హైస్కూల్)లో విద్యార్థుల సౌకర్యార్థం లాడె శ్రీకృష్ణ వారి సోదరులు పాఠశాల ఆవరణలో సుమారు రూ.1 లక్ష వెచ్చించి తమ తండ్రి పేరిట నూతనంగా సైకిల్ స్టాండ్ నిర్మించారు. ఎన్నోఏళ్లుగా సైకిల్ షెడ్ లేకపోవడంతో ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థుల సైకి ళ్లు ఎండకు ఎండి, వానకు తడిసి పాడైపోతున్నాయి. దీనిపై'జర్నలిస్ట్ రాజేష్ 'రాసిన వార్తకు లాడె శ్రీకృష్ణ స్పందించి సైకిల్ షెడ్ నిర్మించారు.దీంతో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి కేశవరావు చేతుల మీదుగా ప్రారంభించి పాఠశాలకు వితరణగా ఇచ్చారు.ఈసందర్భంగా దాతలు లాడె శ్రీకృష్ణ, లాడె బలరాంలను హెచ్ఎం ఉపాధ్యాయులు, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు లాడె శ్రీకృష్ణ స్వీట్లు పంచారు. హెచ్ఎం మాట్లాడుతూ తమకు చదువు నందించిన గుడిలో మౌలిక వసతులు కల్పించిన దాతలు శ్రీకృష్ణ ఆయన సోదరులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ గొర్లె కృష్ణవేణి సురేష్,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : శుక్రవారం మున్సిపల్ సిబ్బందితో కమీషనర్ ఎన్.రమేష్ ఆధ్వర్యంలో ఛెయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి సమీక్ష నిర్వహించారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్ సంబంధించి జనవరి నుండి ఇప్పటి వరకూ 56 బిల్డింగ్ ప్లాన్ అప్లికేషన్ల ద్వారా 12.37 లక్షల ఆదాయం వచ్చిందని, 4 లే ఔట్స్‌కు పర్మిషన్ ఇవ్వడం జరిగిందని, అనుమతులు లేని మరో 4 లే ఔట్స్ గుర్తించామని, వాటికి పెనాలిటీ ఛార్జ్ చేసామని టిపిఎస్ నారాయణరావు వివరించారు. డి-పట్టా భూములకు సంబంధించిన ప్లాన్ల పై కూడా ఛెయిర్‌పర్సన్ ఆరా తీసారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 3కోట్ల11 లక్షలు డిమాండ్‌కు గాను 83 లక్షలు వరకు వసూలు అయ్యాయని, అందులో షాప్ రూమ్‌లకు సంబంధించి 40 లక్షల వరకు వసూలు కాగా ఇంకా 35 లక్షల రూపాయలు బకాయిలు ఉన్నాయని, కొత్తగా 35పన్నులు వేయడం జరిగిందని మేనేజర్ హరిమోహన్, ఆర్.ఐ రేవంత్‌లు తెలిపారు. 2021 నుండి71 పనులకు జనరల్ ఫండ్ నుండి కోటి 60 లక్షల రూపాయల వరకు ఆమోదించగా, 92 లక్షలతో 38 పనులు పూర్తయ్యాయని, మిగతావి చేపట్టాల్సి వుందని, 15వ ఆర్థిక సంఘం మొదటి విడత నిధులు 81 లక్షలు రాగా 44 లక్షలు, రెండవ విడత నిధుల్లో 60 లక్షల వరకు వరకు వివిధ పనులకు ఉపయోగించడం జరిగిందని సిబ్బంది తెలిపారు. నాడు-నేడు సంబంధించి 90 శాతం పనులు పూర్తయ్యాయని అర్బన్ హెల్త్ సెంటర్‌కు సంబంధించి 95% పనులు పూర్తి అయ్యాయని కమీషనర్ తెలిపారు. ఇటీవల వర్షాలు కురవడంతో విష జ్వరాల తీవ్రత పెరిగుతుందని, ప్రజలు వ్యాధులు బారిన పడే ప్రమాదం ఉందని, డ్రైనేజీల్లో నీరు నిలవకుండా చూసుకోవలని, ప్రతి వార్డులో బ్లీచింగ్, స్ప్రేలను ఉపయోగించాలని శానిటేషన్ సిబ్బందికి కమీషనర్ ఛెయిర్‌పర్సన్‌లు ఆదేశించారు.

వైఎస్సార్ విలేజ్ క్లీనిక్ వైద్య శిబిరం పరిశీలన

విశాలాంధ్ర-సోంపేట : మండలంలోని పలాసపురం పంచాయతీ లక్కవరం గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన వైఎస్సార్ విలేజ్ క్లీనిక్ వైద్య శిబిరంను పలాసపురం గ్రామ సర్పంచ్ తడక జోగారావు సందర్శించి, వైద్యుల పనితీరును పరిశీలిచారు. అనంతరం రోగులకు మందులు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ పోలాకి రమణమూర్తి, పిరియా కృష్ణారావు, డాక్టర్ బి.సౌజన్య, ఎం.ఎల్.పి భారతి, ఎఎన్ఎం విద్యావతి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

10వ రోజుకు చేరిన టీడీపీ నిరాహార దీక్ష

విశాలాంధ్ర-పలాస: తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్షలు శుక్రవారం పదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీ మాట్లాడుతూ చంద్రబాబునాయుడును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కక్షసాధింపు చర్యలో భాగంగా ఈ అరెస్టు అని అన్నారు. చంద్రబాబునాయుడుకు ప్రజల మద్దతు ఉందని, రాబోయే ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దీక్ష చేపట్టిన వారిలో వద్ది యాధగిరి, జి.క్రాంతి, బి.బైరాగి, పి.శంకరరావు, బొబ్బిలి సంతోష్, పి.మల్లేష్, సి.హెచ్.రామక్రిష్ణ, డి.రవిశంకర్, ధిల్లేశ్వరరావు, రాజారావు, టి.త్రివిక్రమ్, బి.కూర్మారావు, గణేష్, ప్రశాంత్, ప్రభు, నాని, పరమేశ్వరరావు, భీమారావు, మోహన్‌లు ఉన్నారు.

క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర-పలాస: పలాస నియోజకవర్గ స్థాయి కబడ్డీ, ఖోఖో క్రీడలకు సంబంధించి అండర్-14, అండర్-17 బాలబాలికల విభాగంలో శుక్రవారం పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానం ఆవరణలో ప్రధానోపాధ్యాయులు దట్ల దాశరధి అధ్యక్షతన క్రీడాకారుల ఎంపిక నిర్వహించినట్లు నియోజకవర్గ పాఠశాలల క్రీడల ఫెడరేషన్ కన్వీనరు పి.తవిటయ్య తెలిపారు. కార్యక్రమంలో పలాస మండల ఇన్‌చార్జీ సి.హెచ్.పద్మలోచనం, మందస మండల ఇన్‌చార్జీ ఎస్.రామారావు, పస్ట్ జోన్ కార్యదర్శి పి.గజేంద్రరావు, ఎస్.వి.జోగారావు, సి.హెచ్.రాంజీ, బి.శంకరరావు, ఆర్.శ్రీను, జి.లోకేశ్వరరావు, జె.నారాయణలతో పాటు మూడు మండలాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంను ముట్టడించిన అదనపు బలగాలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : చంద్రబాబు నాయుడు తరుపు లాయర్లు వేసిన క్యాష్ పిటిషన్ సోమవారం హైకోర్టు కొట్టివేయడంతో అలాగే రెండురోజులు పాటు సిఐడీ కస్టడీకి చంద్రబాబుకు అనుమతించిన తరుణంలో రాష్ట్రంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఈ నేపద్యంలో స్థానిక ఎస్ఐ షేక్ మహ్మద్ అలీ నేతృత్వంలో కోటబొమ్మాళి టీడీపీ కార్యాలయం చుట్టూ పోలీస్ ప్రత్యేక బృందాలు మొహరించాయి. ఎవ్వరు ఎక్కడ గుంపులుగా ఉండటం గానీ, బహిరంగ ప్రదేశాల్లో ర్యాలీలు నిర్వహించకుండా ముందస్తుగా ఈ బృందాలు కార్యాలయ పరిసర ప్రాంతాల్లో కరియతిరిగారు.

డిగ్రీ మూల్యాంకన రుసుం విడుదల

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలల విద్యార్థుల సెమిస్టర్ పరీక్షల మూల్యాంకనం చేసిన అధ్యాపకుల రుసుమును విడుదల చేసినట్లు విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలలో జరిగిన డిగ్రీ 1, 3, 5, 6 సెమిస్టర్ల పరీక్షల మూల్యాంకనం జూన్, జూలై నెలలో జరిగింద న్నారు. ఇందుకు సంబంధించి రు 57,76, 534 రూపాయలు విడుదల చేశామన్నారు.

కొత్తపల్లి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-మందస : వినాయక చవితి సందర్భంగా మండలం బంజరికేశుపురం గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయిలో క్విజ్ పోటీల్లో కొత్తపల్లి విద్యార్థులు తమ సత్తాను చాటి మొదటి స్థానం కైవసం చేసుకున్నారు. ఇదే పాఠశాల విద్యార్థులు ఇటీవల చిన్నబాహడపల్లి గ్రామంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ద్వితీయ స్థానం పొందారు. వీరి ప్రతిభను గుర్తించిన ప్రధానోపాధ్యాయులు ఎస్.గణేశ్వరరావు పాఠశాల ఆవరణలో నిర్వహించి కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. భవిష్యత్‌లో మరెన్ని విజయాలను పొందాలని ఆకాంక్షించారు. విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన విద్యార్థులు కూడా రాణించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఇవో ఎం.లక్ష్మణరావు, సర్పంచ్ శానాపతి దివ్యమురళీ, ఎస్.మురళీ, టీఎంసి చైర్‌పర్సన్ జ్యోతి, ఉపాధ్యాయులు భీమారావు, లక్ష్మణరావు, కిరణ్‌కుమార్, ఎస్.అబ్రాహం, పి.రాంబాబు, ఎం.చిత్రసేను, జి.గోపాలక్రిష్ణ, ఎం.దామోదర్‌లు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి

ఏ.పి.సి.పి.ఎస్.ఈ.ఏ. జిల్లా గౌరవ అధ్యక్షులు బాడాన రాజు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సీపీఎస్ స్థానంలో తెస్తున్న గ్యారంటీ పెన్షన్ స్కీంకు వ్యతిరేకంగా ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య మరియు ఏపీసీపీఎస్ఈఏ పిలుపుమేరకు భోజన విరామ సమయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోరుభద్ర ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏ.పి.సి.పీ. ఎస్.ఈ.ఏ జిల్లా గౌరవ అధ్యక్షులు బాడాన రాజు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానంను పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీ ని విస్మరించి ఉద్యోగ,ఉపాధ్యాయుల ఆకాంక్షలకు వ్యతిరేకంగా జి.పీ.ఎస్. బిల్లును చట్ట సభలలో ప్రవేశపెట్టాలన్న ప్రభుత్వ నిర్ణయంను ఉపసంహరించుకోవాలని కోరారు. మూడున్నర లక్షల ప్రభుత్వ ఉద్యోగుల జీవితాలలో చీకటి నింపే గ్యారంటీ పింఛన్ పథకం మాకు సమ్మతం కాదని ఆయన అన్నారు. పాత పెన్షన్ పునరుద్ధరణ తప్ప మరే ప్రత్యామ్నాయానికి అంగీకరించే ప్రసక్తి లేదని రాజు అన్నారు. 1980 పెన్షన్ రూల్స్ ప్రాప్తికి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరుంచాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జి.పి.ఎస్ కి వ్యతిరేకంగా పెద్ద పెట్టున ఉపాధ్యాయులు నినాదాలు చేశారు. 1980 పెన్షన్ రూల్స్ ప్రకారం చందా రహిత పాత పెన్షన్ ను వెంటనే పునరుద్దరుంచాలని ఆయన కోరారు.అనంతరం గాంధీ విగ్రహానికి పాత పెన్షన్ పునరుద్ధరణ కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.లోకేశ్వర రావు, డి.ఉమాశంకర్, ఏ. వెంకట రెడ్డి,కె.త్రినాధరావు, డి.ఉమాదేవి, కె.రమణమ్మ, బి.నాగమణి,కె.తవిటి రెడ్డి, బి.రజని, జి. జగదాంబ, ఏ. శంకర రావు, గోపాల రెడ్డి పాల్గొన్నారు.

సర్వానికి గురువే ఆధారం : ప్రముఖ గురువు రఘుపతి నాయుడు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ జగత్తికి గురువే ఆధారమని గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వరః అని వివేకానంద సరస్వతి ముద్దాడ రఘుపతి నాయుడు అన్నారు. బోరుబద్ర పంచాయతీ రొక్కంపేట గ్రామానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక కుటుంబానికి చెందిన రొక్కం లోకేష్ మొదటి వర్ధంతి సందర్భంగా జగన్నాథం దంపతులు ఈ రోజు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్తలచే గురు పూజోత్సవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులు పైడిపల్లి జంగాలు, మైదా సత్యం సురాడ అప్పయ్య, యాదం రవణ, చొక్కాపు లక్ష్మయ్య, జోగారావు, లక్ష్మి లు మాట్లాడుతూ, ఇటువంటి మారుమూల గ్రామంలో గురుపూజ కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో వెయ్యిప్రాయాసలతో కూడుకున్నదని అన్నారు. అంతకుముందు తిరువీధి కార్యక్రమం, జెండా వందనం, దుర్గానంద సరస్వతి పంచదశి స్వామి సంపూర్ణ పూజా విధానం, వేదాంత సభ జరిగింది. ఈ కార్యక్రమంలో. ముద్దపు రమణమూర్తి, వివిధ గ్రామాలకు చెందిన గురువులు భక్తులు పాల్గొన్నారు జరిగింది మంగళహారతులతో కార్యక్రమం ముగిసింది.

రాష్ట్రాభివృద్ధి కోసం చేసిన కృషి ఊరికే పోదు

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస: రాష్ట్ర అభివృద్ధి కోసం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేశారని, ఏడు పదుల వయసులో రాష్ట్రమంతా పర్యటించి రాబోయే తరానికి భవిష్యత్ ఇవ్వాలని ఉద్దేశంతో చేసిన కష్టం ఊరికే పోదని, త్వరలోనే మచ్చలేని చంద్రుడిగా తిరిగి వస్తారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. పలాస టిడిపి కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ చంద్రబాబుపై ఎవరు భయపడాల్సిన అవసరం లేదని, టిడిపి పార్టీని అందరం కలిసికట్టుగా ముందుకు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వచ్చిన రెండు తీర్పులు ఊహించిన తీర్పులేనని, అలా జరుగుతుందని ముందే ఊహించడం జరిగిందన్నారు. టిడిపి కుటుంబ సభ్యులు ధైర్యంగా పోరాడుతున్నారని, మన మధ్యకు చంద్రబాబు నాయుడు వచ్చేస్తారని ఆశించాం కానీ జరగక పోవడం బాధాకరమన్నారు. ప్రస్తుత పరిస్థితులకు టిడిపి కార్యకర్త భయపడ లేదని బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి చేసిన త్యాగాలకు వైసిపి రాక్షసులు తప్పుడు కేసులు పెట్టి రాక్షసత్వంతో పైశాచిక శునకానందం పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఆనాడు తెలుగుజాతి పౌరుషం గూర్చి అన్న ఎన్టీఆర్ పార్టీ పెట్టారని అటువంటి పార్టీని ఇప్పటికీ కాపాడుకుంటూ వస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఓ గుర్తింపు తీసుకువచ్చిన నాయకుడు చంద్రబాబు నాయుడని చెప్పారు. టిడిపిలో ఎంతోమంది సీనియర్ నాయకులు, కార్యకర్తలు కలిసి న్యాయపోరాటం చేస్తామని, భవిష్యత్తు మనదేని వ్యాఖ్యానించారు. లోకేష్ అరెస్టు చేస్తారని భయపెడితే ఇక్కడ ఎవరూ భయ పడేవారు ఎవరు లేరని, బ్రాహ్మణి బయటకొచ్చి పోరాటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

ఉజ్వల యోజనకు అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోండి :ఉదయ్ భాస్కర్

విశాలాంధ్ర-టెక్కలి : భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రధానమంత్రి ఉజ్వల యోజన - 3వ విడత అర్హులైన దారిద్ర్య రేఖకు దిగువన వున్న మహిళలనుంచి ధరకాస్తులను ఆహ్వానిస్తూ పేర్లను నమోదు చేసుకోటానికి అవకాశం కల్పించారని బీజేపీ టెక్కలి నియోజకవర్గం నాయకులు డా. హనుమంతు ఉదయ్ భాస్కర్ తెలిపారు.ఈ సదర్భంగా టెక్కలి లో వున్న అన్నేపు ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ మరియు ప్రభానంద ఏజెన్సీలను శుక్రవారం సందర్శించారు ఈ సదర్భంగా మాట్లాడుతూ ఇటీవల గ్యాస్ సిలిండర్ పై సబ్సిడీ 400 రూపాయలు ప్రకటించడం పట్ల ప్రజలు ఉపశమనం చెందారని దేశం లో అందుబాటులో వున్న హెచ్ పి , భారత్ మరియు ఇండియన్ గ్యాస్ కంపెనీలు చేపడుతున్న నమోదు కార్యక్రమాన్ని అర్హులైన వారందరూ వినియోగించుకోవాలని తెలియజేసారు. మహిళల ఆరోగ్యం, వారి సమయం యొక్క విలువ తెలిసిన ప్రధాని నరేంద్ర మోదీ ఈ బృహత్తర కార్యక్రమాన్ని 2016 న చేపట్టి 5 కోట్ల మహిళలను ఉద్దేశించి వారివారి ఆరోగ్య భద్రత కల్పిస్తూ పర్యావరణ, అటవీ కలపను సంరక్షణ కోసం ఉద్దేశించిన వుజ్వల యోజన పట్ల మహిళల ఆదరణ పొందుతూ మోదీకి ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నిపు గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ అప్పన్న, సిస్టమ్ ఆపరేటర్ సుశీల, డోల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా రెండవ రోజు పోస్ట్ కార్డు ఉద్యమం

నియోజకవర్గ మొత్తం మీద రెండు రోజులుగా 10000 పోస్ట్ కార్డులు రాజమండ్రికి పోస్ట్

విశాలాంధ్ర- శ్రీకాకుళం రూరల్: అక్రమ కేసులో అరెస్టు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మద్దతుగా టిడిపి యువ నాయకులు, ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ రాజమండ్రి సెంట్రల్ జైల్లో చంద్రబాబుకు మద్దతుగా బాబు తోనే నేను అనే పేరిట పోస్ట్ కార్డు ఉద్యమాన్ని గురువారం రెండో రోజు కొనసాగించారు. మొదటి రోజు మాదిరిగానే రెండో రోజు కూడా అదే ఉత్సాహంతో ప్రజల వద్దకు వెళ్లి బాబుకు మద్దతు కోరుతూ పోస్టుకార్డులను రాయించి సేకరించారు. ఇన్నాళ్ళూ మీరు మాకు అండగా ఉన్నారు. ఇప్పుడు మేము మీకు అండగా ఉంటాం... మీతోనే ఉంటాం' అని చంద్రబాబుకి రాశారు. నారా చంద్రబాబు నాయుడు, స్నేహ బ్లాక్, సెంట్రల్ జైలు, రాజమహేంద్రవరం,తూర్పుగోదావరి జిల్లా. పిన్ కోడ్: 533101తో నియోజవర్గం మొత్తం మీద బుధవారం ఐదువేలు, గురువారం ఐదువేలు మొత్తం 10000 మందితో పోస్ట్ కార్డులు రాయించి పోస్ట్ చేయించారు. శంకర్ చేస్తున్న పోరాటాలు, ఉద్యమాలు టిడిపి నాయకుల్లో, కార్యకర్తల్లో స్ఫూర్తిని నింపుతున్నాయి. తమ నాయకుడు క్షేమంగా బయటకు రావాలని శంకరన్న చేస్తున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో అంతటా హర్షాతి రేఖాలు వ్యక్తం అవుతున్నాయి. చంద్రబాబునాయుడుకు ప్రజాక్షేత్రంలో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే జగన్ ఇటువంటి తప్పుడు కేసులతో అరెస్టు చేయించారన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో ఈ పోస్టు ఉద్యమం ఎంతో ఉధతంగా సాగిందని, అదే విధంగా శాంతియుత మార్గంలో చంద్రబాబు కోసం ఇటువంటి ఉద్యమాల్ని మరింత ఉధతంగా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.